శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక



కాకినాడ

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము. ౩౭. { సర్వధారి. చైత్ర - భాద్రపదములు } సంచిక ౧-౩.



కాకినాడ

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-0-0.

1948—49.

విషయసూచిక.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

కాకినాడ

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము. ౩౭. { సర్వధారి. చైత్ర - భాద్రపదములు } సంచిక ౧ ౩.

శ్రీః

"సాహిత్యవిమర్శము."

(పూర్వానువృత్తము)

అప్పల్ల సోమేశ్వరశర్మ P. O. L. (సింహాచలము)

ఈవిషయమునఁ గుంతకుని యభిప్రాయము కొంచెము వేఱుగ నగపడును. అతఁడు తన వక్రోక్తిజీవితమను గ్రంథములో సాహిత్య పదార్థమునుఁ జాలవరకు విమర్శించి ప్రతిపాదించెను. "వాచ్యవాచక భావరూపమగు సంబంధము శబ్దార్థములకు సహజమే గాన శబ్దార్థ సంబంధమాత్రము సాహిత్యమనుటకు వలనుపడదు. విశిష్టసంబంధమునే సాహిత్యమనవలయును. సంబంధవైశిష్ట్యమునుఁ బ్రతిపాదింపఁబోవు రీతినిఁ బరిష్కరించుకొనుట యుక్తము." అని కుంతకుని తాత్పర్యసంగ్రహము. ఈవచనములనుఁ బరిశీలించిన నతనియాశయము తెల్లమగును. చూడుఁడు :—1. "యదిదం సాహిత్యం నామ తదేతావతి నిస్సీమని సమయాధ్వని సాహిత్యశబ్దమాత్రేణ ప్రసిద్ధమ్. నపునరేతస్య

కవికర్మ కౌశలశ్లాఘాధిరూఢరమణీయస్య అద్యాపి కశ్చిదపి విపశ్చిదయమస్య పరమార్థ ఇతి మనాఙ్మాత్రమపి విచారపదవీ మవతీర్ణః। తదస్య సరస్వతీహృదయారవింద మకరందబిందుసందోహసుందరాణాం సత్కవివచసా మన్తరామోదమనోహరత్వేన పరిస్ఫురదేతత్ సహృదయషట్చరణగోచరతాం నీయతే." (చిరకాలమునుండి సాహిత్యము శబ్దమాత్రముచేతనే ప్రసిద్ధమైయున్నది. ఎవరు నద్దాని పరమార్థమును నిర్వచించలేదు. నేను సాహిత్యపదార్థమును సహృదయులకు మనవిచేసుకొనుచున్నాను.)

2. "సహితయోర్భావస్సాహిత్యమ్".

3. "శబ్దార్థౌ సహితావేవ ప్రతీతౌ స్ఫురతస్సదా। సహితావితి తావేవ కిమపూర్వం విధీయతే." (శబ్దార్థములు సహితములుగనే యెల్లప్పుడు స్ఫురించుచుండును. సహితములన నవియే. క్రొత్తగఁ జెప్పనదేమి ?)

4. "నను చ వాచ్యవాచక సంబంధస్య విద్యమానత్వా దేతయోః కథంచిదపి న సాహిత్యవిరహః। సత్యమేతత్। కింతు విశిష్టమేవేహ సాహిత్యమభిప్రేతమ్". (వాచ్యవాచక సంబంధము శబ్దార్థములకు సహజమగుటచే వానికెప్పుడును సాహిత్యాఽభావముండదు. అయినను విశిష్టసాహిత్యమే సాహిత్యపదార్థముగ నభిప్రేతమైనది.) ఈ మొదలగు వచనములు. కుంతకుఁ డిట్లు విశిష్టసంబంధమే సాహిత్యమని స్థిరపఱచి తుదకు స్వాభిమతమయిన వైశిష్ట్యము నీవిధముగ నిరూపించెను :— 1. "సాహిత్యమనయోశ్శోభాశాలితాం ప్రతి కాఽప్యసౌ। అన్యూనాఽనతిరిక్తత్వ మనోహారిణ్యవస్థితిః। సహితయోర్భావస్సాహిత్యమ్। అనయోశ్శబ్దార్థయో ర్యాకాఽప్యలౌకికీచేతనచమత్కారకారితాయాః కారణం అవస్థితిః—విచిత్రైవ విన్యాసభంగీ... ... ... సా సాహిత్యముచ్యతే". (లోకోత్తర

చమత్కారజనకమగు శబ్దార్థముల విచిత్రవిన్యాసము సాహిత్యమనఁబడును.) 2. " మార్గానుగుణ్యసుభగో మాధుర్యాదిగుణోదయః । అలంకరణ విన్యాసోవక్రతాతిశయాన్వితః।వృత్త్యౌచిత్యమనోహారి రసానాం పరిపోషణం । స్పర్ధయా విద్యతేయత్ర యథాస్వముభయోరపి । సాకాప్యవస్థితి స్తద్విదానందస్పందసుందరా । పదాదివాక్పరిస్పందసారస్సాహిత్యముచ్యతే ।" (రసోచిత గుణాలంకారాది సహితము, లోకోత్తర చమత్కారజనకము, రసికహృదయాకర్షకమునగు శబ్దార్థముల విలక్షణావస్థితి సాహిత్యమనిపించుకొనును.) అని దీనినిఁబట్టి "శబ్దార్థ విశిష్టసంబంధమే సాహిత్యపదమునకు ముఖ్యార్థము" అని కుంతకుని యాశయమైనట్లు స్పష్టమగుచున్నది. భోజుని నియత సాహిత్యమునకుఁ గుంతకుని విశిష్టసాహిత్యమునకును భేదమంతగ సిద్ధింపదుః భోజుని కావ్యనియతత్వమునకే కుంతకుఁడు వైశిష్ట్యమని పేరిడినట్లు విశదమగుచున్నది. అయినను సంబంధాంతరమును సాహిత్యమనుటయుక్తమే కాదని కుంతకుని యభిసంధిగఁదోఁచుటచే నియ్యది మతాంతరముగఁ జూపఁబడినది.

రాజశేఖరుఁడు తనకావ్యమీమాంసలో సాహిత్యపదార్థము నతిసంగ్రహముగ నిరూపించి వదలివైచెను. "శబ్దార్థముల యథాతథమగు కలయికయే సాహిత్య"మని యతనియాశయము. "శబ్దార్థయోర్యథావత్సహభావేన విద్యా సాహిత్యవిద్యా" మొదలగు వాక్యములచే నీవిషయము తెల్లమగును. ఇతనిమతమునఁ గావ్యనియతత్వవైశిష్ట్యాదుల కావశ్యకతయుండదు శబ్దార్థ సంబంధాంతరముకూడ సాహిత్యమనవచ్చును.

ప్రసిద్ధాలంకారికులలో సాహిత్యపదార్థ విచారమునుఁజేసిన వారి తాత్పర్యము లీవిధముగ నున్నవి.

ఈ సాహిత్యపదము "సాహిత్యసంగీతకలావిహీన స్సాక్షాత్ప శుః పుచ్ఛవిషాణహీనః" "పదవాక్య ప్రమాణేషు యదేతత్ప్రతి బింబితం। యో యోజయతి సాహిత్యే తస్యవాణీ ప్రసీదతి" "సాహిత్యం శ్రీమురారేః" మొదలగు ననేక స్థలములలోఁ గొన్నిచోటులందు కావ్యపరముగనుఁ గొన్నిఁట నలంకారశాస్త్రపరముగనుఁ బ్రాచీన కవులచేఁ బ్రయోగింపఁబడెను.

ఇట్లు దుర్నిరూపణీయార్థము, అలంకారికవివాదాస్పదము, మహావిషయమునగు సాహిత్యపదమును, కాలక్రమమున "సామాన్య ముగఁ గావ్యస్థలములగు శ్లోకాదుల యన్వయజ్ఞానము" అను నర్థ ముండుగూడఁ బ్రయోగించుట సంభవించెను. "వానికి సాహిత్య మధి కము" "వీనికి సాహిత్యమల్పము" మొదలగు లోకవ్యవహారములనుఁ బరిశీలించిన నీవిషయము గోచరించును.

ఇట్లే "సాహిత్యపాథోనిధి మంథనోత్థమ్" "సంస్కృత సాహి త్యమ్" "ఆంధ్రసాహిత్యము" "హిందీసాహిత్య" మొదలగు ప్రాచీ నాఽధునిక వచనములనుఁజూచినచో సాహిత్యపదము క్రమముగఁ గేవల వాఙ్మయ రూపార్థమునందుఁనుఁ బ్రయోగింపఁబడుచున్నదని నిశ్చయింపవచ్చును.

కాగా నిప్పటికి సిద్ధించిన సాహిత్యపదార్థములివి:— 1. కేవల వ్యాకరణవ్యుత్పత్తి ననుసరించి "సహస్థితి" రూపార్థము.

2. "శబ్దార్థౌ సహితౌ కావ్యమ్" అను లక్షణానుసారముగ శబ్దార్థ సంబంధరూపార్థము.

3. భోజాభిమతమగు రసాఽవియోగాదిరూపార్థము.

4. కుంతకాభీష్టమగు విశిష్టసంబంధ రూపార్థము.

5. శబ్దార్థముల యథాతథమగు సహభావమనెడి యర్థము

6. అన్వయజ్ఞాన రూపార్థము.

7. వాఙ్మయ రూపార్థము.

ఈవిధముగ స్వల్పమగు భేదముతో సాహిత్యపదార్థములు నిరూపింపఁబడినవి. ఎట్లో యొకరీతి నర్థాంతరములను నిరూపించినను నిరూపింపవచ్చును. సహితశబ్దమునకు శాస్త్రసమూహమను నర్థమును జెప్పి యధ్యాహార శేషపూరణ లక్షణాదులతో "షట్ఛాస్త్ర సామాన్య సంప్రదాయార్థ జ్ఞానత్వము" అని పెద్దలవాక్యములలో దొర్లుచుండు నర్థమట్టి యర్థాంతరములలో నొకటి. ఈ యర్థములలో భోజకుంతక మతములు సహృదయ పరిగ్రాహ్యములు.

ఈయర్థములనన్నిటి నటుంచి సాహిత్యపదపరమార్థనిష్కర్షను దెలిసికొనవలయును. "రసమేకావ్యాత్మ" యను మతము సర్వోత్తమముగ స్థిరపడినపిదప సాహిత్యపద పరమార్థము రసికహృదయాకర్షకముగ వికసించినది. ఎట్లనః— హితశబ్దమేవిధముగఁజూచినను రసవాచకముగ సిద్ధించుచున్నది. చూడుడు:— 1. హితము=బ్రహ్మానందసదృశమగుటవలన రసికాగ్రేసరులకు పథ్యము. (రసము) 2. హితము=పిహితము నిగూఢమని యర్థము. అభిధాలక్షణావ్యతిరిక్తమగు వ్యంజనావ్యాపారముచేతనే గాని యింకొకరీతినఁ బ్రతీయమానము కానిదగుటవలన గూఢము. (రసము) అనిభావము. 3. హితము=సన్నిహితము. సతతకావ్య పరిశీలన పరిపక్వచిత్తులగు భావుకుల హృదయారవిందములందు సంసారరూపమున సన్నిహితము. (రసము) 4. హితము=నిహితము. సమ్యగ్రక్షితమని యర్థము. మహాకవులచే బాగుగఁ బరిపోషింపఁబడినది (రసము) అని భావము. 5. హితము=అవహితము. వాల్మీకి వ్యాసాది మహామునులచే నేకాగ్రచిత్తముతో ధ్యానింపఁబడినది. (రసము) ఎట్లైనను హితశబ్దమునకు రసమనియే యర్థము. హితముతోఁగూడినది. (హితేన-సహ=యుక్తమ్) సహితము రసవిశిష్టమని యర్థము. సహితముయొక్క భావము సాహిత్యము. ప్రకృతి జన్యబోధయందు ప్రకారముగ భాసించు నర్థమే భావప్రత్య

యథార్థమగుటచే సాహిత్యశబ్దార్థము రసమనియే పర్యవసించును. (రసవిశిష్టమును సహితశబ్ద జన్యబోధలో విశేషణముగ రసమే భాసించుచున్నదిగాన యని తాత్పర్యము) కాన సాహిత్యశబ్దార్థము రసము ఇదియే సాహిత్యపదపరమార్థము. రసము కావ్యాత్మయను సిద్ధాంతము సర్వాంగీకృతము, సునిశ్చితము నగాన నిదియే సర్వసమ్మతముపరిగ్రాహ్యము.

ఇట్లు సాహిత్యశాస్త్రమన రసశాస్త్రమని ఫలితము వచ్చినది. ఆత్మస్థానీయమగు రసమును నిరూపించునపుడు శరీర, తద్ధర్మ, తదలంకారాది స్థానీయములగు శబ్దార్థ, గుణాలంకారాదులను నిరూపించుట యత్యావశ్యకము నుచితముఁగూడనగును. కాగా రసవిశిష్టమగు కావ్యముయొక్క స్వరూప సాధన సామగ్రి ప్రయోజనాదినిరూపణపరమగు శాస్త్రము సాహిత్యశాస్త్రమని సంపిండితార్థము.

4. శాస్త్రత్వ సమర్థనము.

ప్రకృతమున నిట్టి సాహిత్యముగూడ వ్యాకరణాదులవలననే శాస్త్రమేయని సయుక్తికముగ నిరూపింపవలసియున్నది. పండితలోకమున నిటీవలఁగొన్ని యభిప్రాయపరిణామములు కలిగినను మొదటినుండియు నిద్దాని శాస్త్రత్వవిషయమున నొకవిధమగు ననాదరము వ్యాపించియున్నది. కావునఁ బ్రస్తుతనిరూపణమున కావశ్యకత సంభవించినది. కొందఱాలంకారికు లీవిషయమునఁ దగుశ్రద్ధవహింపక పోయిన నీవిషయమును శంకించి పట్టుదలతో సాహిత్యముయొక్క శాస్త్రతను సమర్థించినవారు రాజశేఖర ధర్మసూరులు. వీరికావ్యమీమాంసా సాహిత్య రత్నాకరములందు బహుముఖములుగ సాహిత్యముయొక్క శాస్త్రత్వము సమర్థింపబడియున్నది. ఆగ్రంథములందలి యుక్తులచేతను యుక్త్యంతరములచేతనుఁ బ్రస్తుతవిషయమును విశదీకరింపఁ దలఁచితిని.

1. "సకలవిద్యాస్థానైకాయతనం పంచదశం కావ్యం విద్యాస్థానమితి యాయావరీయః । గద్యపద్యమయత్వాత్, కవిధర్మత్వాత్, హితోపదేశకత్వాచ్చ । తద్ధి శాస్త్రాణ్యనుధావతి ।" (పదునాలుగువిద్యలని ప్రసిద్ధికలదు. కాని కావ్యవిద్యనుఁగూడ జేర్చి పదునైదువిద్యలనవలయును. గద్యపద్యమయత్వము, హితోపదేశకత్వము మొదలగు శాస్త్రాంతరలక్షణములు కావ్యవిద్యకును గలవు.

2. "పంచమీ సాహిత్యవిద్యేతి యాయావరీయః । సా హి చతసృణామపి విద్యానాం నిష్యందః ।" (నాలుగు వేదముల సారభూతమగుటచే గావ్యవిద్య నైదవవేద మనవలయును.)

3. "ఉపకారకత్వాదలంకారస్సప్తమమఙ్గమ్ । ఋతే చ తత్స్వరూపపరిజ్ఞానాద్వేదార్థానవగతేః ।" (అలంకారవిద్యను విడిచిన వేదార్థసమ్యగ్జ్ఞానము కలుగనేరదు. కాన అఙ్గత్వమనగా నుపకారకత్వమగుటచే గావ్యవిద్యయు వేదార్థవిజ్ఞానోపయుక్తమగుటవలన నద్దానినేడవ వేదాఙ్గ మనవలయును.) ఈ మొదలగునవి రాజశేఖర వచనములు పరిశీలనచే సాహిత్యమును, పదునైదవవిద్యగాను, ఐదవ వేదముగాను, ఏడవ వేదాంగముగాను, దప్పకఁ బరిగణింపవలయునను రాజశేఖరుని యభిసంధియు, దన్మూలమున సాహిత్యమునకుఁ శాస్త్రతయు స్పష్టమగును.

మఱియుఁ బ్రతిశాస్త్రమందు నేదోయొక యనధిగతవిషయము సంపూర్ణముగ విచారింపఁబడును. అట్లే సాహిత్యశాస్త్రమునఁగూడ ననధిగతమగు కావ్యవిషయము పూర్ణముగఁ జర్చింపఁబడుచున్నది. గాన నదియు శాస్త్రమే. విషయము, ప్రయోజనము, పురుషార్థ పర్యవసానము, కర్తవ్యతాబోధక ప్రమాణము నుండుటచేఁగావ్యము విమర్శింపఁదగినదియే కాదని వాదించుటమాత్రము యుక్తముకాదు. కావ్యమీమాంసకు వక్ష్యమాణస్వరూపమగు కావ్యమే విషయము,

గావ్యమునకుఁ గీర్త్యాదులు పెక్కు ప్రయోజనములు గలవు. అయ్యవి మున్ముందు పూర్తిగఁ బ్రదర్శింపఁబడును. అంగములకు ప్రధానఫలము చేతనే ఫలవత్త్వమను న్యాయమునను సరించి కావ్యప్రయోజనములను బట్టియే కావ్యమీమాంసకును సప్రయోజనత్వము సిద్ధించును. అట్లు "కీర్తిం స్వర్గఫలా మాహురాసంసారం విపశ్చితః।" అనునభియుక్త వచనానుసారముగ స్వర్గాదిసాధకమగు కీర్తికి సాధనమగుటచేఁ గావ్యము పురుషార్థపర్యవసాయియనగును. ఇట్లుండ నిట నొకశంక యుదయింపవచ్చును. "ప్రతియుపదేశమునకుఁ బ్రవృత్తినివృత్తిబోధనమే ప్రధానప్రయోజనముగదా! అయ్యది యుపదేశాస్త్రములచేతనే సిద్ధించునుగానఁ గావ్యోపదేశము వ్యర్థము" అని. ఈశంక నిలువనేరదు. తుల్యయుక్తిచే (కావ్యోపదేశముచేతనే ప్రధానప్రయోజనము సిద్ధించుటవలన నుపదేశాస్త్రములు అనుదాహరిచే) నుపదేశాస్త్రములే యేల నిరర్థకములు కాకూడదు? వేదార్థసమ్యగ్జ్ఞానాదుల కుపదేశాస్త్రము లవసర మందుమేని యందుకొఱకే కావ్యోపదేశమునకు నావశ్యకత సిద్ధించునని యెఱుఁగునది. అన్నివిధముల నుపదేశాంతరములతో సమానయోగక్షేమము కావ్యోపదేశము. మీదుమిక్కిలి యుపదేశాస్త్రములకంటె మిక్కుటమగు నాధిక్యముండుటచేఁ గావ్యోపదేశమునకే యావశ్యకత సంప్రాప్తమగును. ఇతరోపదేశములకంటెఁ గావ్యోపదేశమునకుండు నతిశయమెట్టిదో కొంచెము వివరించుట యుచితము. ఉపదేశము ప్రభుసమ్మితము, మిత్రసమ్మితము, సమ్మితము, కాంతాసమ్మితమునని త్రివిధము. ఇటసమ్మితిశబ్దము సదృశార్థకము. అందు ప్రభుసమ్మితము వేదము. వేదమున నర్థమునకప్రాధాన్యము శబ్దమునకే ప్రాధాన్యమునుఁగాన నద్దానికి ప్రభుసమ్మితత్వముపపన్నమగుచున్నది. లోకములో నొకానొక ప్రభువు భృత్యాదులనెట్లు వాఙ్మాత్రముచేతనే యొకకార్యమందుఁ బ్రవర్తింపఁజేయుచు

నిషేధకార్యమునుండి నివర్తింపఁజేయుటను విపరీతముగఁ జేసినచో దండింతుము నందునో. యట్లే శ్రుతియు లిఙ్ (విధిలిఙ్) లోట్ (వధ) తవ్యదాది (ప్రత్యయితవ్యము) విధ్యర్థకప్రత్యయసహితములగు వాక్యముల చేతనే పురుషుల నిష్టకార్యములందు ప్రవర్తింపఁజేయును అనిష్టకార్యములనుండి నివర్తింపఁ జేయును విపరీతముగఁ జేసినచో దండనస్థానీయమగు ప్రత్యవాయమును జూపుచుండును. శబ్దమనగా విధిప్రత్యయసహితవాక్యము. ప్రవర్తకత్వమే (పురుషుఁ బ్రవర్తింపఁజేయుట) దానికిఁగల ప్రాధాన్యము. అందుచే శబ్దప్రధానమైన శాస్త్రము. ప్రభుసమ్మితమను లక్షణము ఫలించుటఁ గాన వేదము ప్రభుసమ్మితమను విషయము సిద్ధించెను. ప్రభుసమ్మితోపదేశమున మనము శాస్త్రోక్త మందున. భయభక్తులతోఁ బురుషుఁడు ప్రవర్తింపవలసి వచ్చును.

మిత్రసదృశములు పురాణములు. అవ్వి అర్థప్రధానములు అర్థమనగా వాక్యార్థము. ప్రాధాన్యము (ప్రవర్తకత్వము గాఁ బదార్థమున కట్టి ప్రవర్తకత్వము లేకుండుటచేఁ బదార్థమునకు మాత్రమిచట గ్రహింపరాదు. పురాణాదు లర్థవాదస్వరూపము (స్తుతినిందారూపములు) అగుటచే వేదమువలె "ఈకార్యమునట్లు చేయవలయును" అను విధిబలముతోఁ బురుషులకు హితాహితములందుఁ బ్రవృత్తి నివృత్తులనుఁ గలుగఁజేయలేవు. ఇంతేనమున మిత్రులవలె యుక్తులతో ననునయించి మహాపురుషగుణవర్ణనాదుల ద్వారా ప్రవృత్తి నివృత్తులనుఁ గలుగఁజేయుచుండును. కానఁ బురాణాదులు మిత్రసమ్మితములు మిత్రసమ్మితోపదేశమువలనఁ గొంచెము మార్గానురాగములు కలుగుచుండును.

కాంతాసమ్మితము కావ్యోపదేశము. ధ్వని ప్రధానమైన కావ్యమే కాంతాసమ్మితమనఁబడును. ప్రియుని యెస్థనముగ నుల్ల

కకఁబలుకకఁ గేనలము కటాక్షవలోకనహావభావాదులచేతనే పురుషునిఁ బరవశునిఁజేసి యిష్టానిష్టములందుఁ బ్రవృత్తి నివృత్తులఁ గలుగఁజేయుచున్నదో యట్లే కావ్యమును సహృదయ చమత్కార కారణము, శబ్దార్థోభయ శక్తిమూలమునగు వ్యంజనావ్యాపారము చేతనే "రామాదులవలెఁ బ్రవర్తింపవలయును." "రావణాదులంబోలి ప్రవర్తింపఁగూడదు." అను ప్రవృత్తి నివృత్తులను మనసు నొవ్వకుండ సంతోషపూర్వకముగ సంపాదింపఁజేయును. కాంతోపదేశమువలన సంపూర్ణాహ్లాదానురాగము లుద్భవించును. ఈవిషయమునే విద్యానాథుఁడు "యద్వేదాత్ప్రభుసమ్మితాదధిగతం శబ్దప్రధానాచ్చిరం యచ్చార్థ ప్రవణాత్పురాణ వచనాదిష్టం సుహృత్సమ్మితాత్ । కాన్తాసమ్మితయా యయా సరసతా మాపాద్య కావ్యశ్రియా కర్తవ్యే కుతుకీ బుధో విరచిత స్తస్యై స్పృహాం కుర్మహే." అనుపద్యముచే వెల్లడించెను. సాహిత్యసారమం దచ్యుతరాయఁడును.

జిజ్ఞాసోః సుందరీరీత్యా కావ్యం సముపదేశకృత్ ।
ఐహికా ముష్మికాదేర్యతోఽయమన్వార్థ ఉచ్యతే 1
వేదోపదేశ కావ్యాది శబ్దభేదాత్త్రిధా మతః ।
ఉపదేశో నృపసుహృత్సుందరీ రీతితః క్రమాత్ । 2
నృపాజ్ఞావత్తు వేదాజ్ఞాఽనుల్లంఘ్యేవేతి వైదికః ।
నృపరీత్యోపదేశోఽసౌఫలఏవాఽతిసౌఖ్యదః । 3
సుహృదుక్తి కృతౌ సౌఖ్యం ఫలే నో చేద్భయం నహి
సుహృద్రీత్యోపదేశోఽయమితిహాసాది కర్తృకః । 4
యోఽధికారిసుఖాయైవ శ్రవణేఽనుష్ఠితాఫలే ।
కాన్తారీత్యోపదేశస్స్యాద్యతోఽయంకావ్యాది సంభవః । 5
సుందరీ స్వీకహృదయం వశీకృత్య స్వసద్గుణైః ।
లౌకికం వైదికంచాఽపి కూజతీష్టం ససాధనమ్ । 6

> తదన్యకావ్యాదప్యపి శ్రీమన్మహారామాయణాదికమ్ ।
> శ్రోతుర్మనో వశీకృత్యహితం వక్తి సహేతుకమ్ । 7
> అయం సర్వత్రసుఖదః శ్రవణేऽనుష్ఠితావపి ।
> తద్గుణాద్యై రసోత్పత్తేః ఫలేష్టార్థ సిద్ధితః ॥" 8

అను శ్లోకములచేఁ గావ్యోపదేశాతిశయమునుగ్గడించెను. విశ్వనాథకవి రాజుకూడ సాహిత్యదర్పణమున "చతుర్వర్గప్రాప్తిర్హి వేదశాస్త్రేభ్యో నీరసతయా దుఃఖాదేవపరిణతబుద్ధీనామేవజాయతే। పరమానందసందోహజనకతయా సుఖాదేవ సుకుమారబుద్ధీనామపి పునః కావ్యాదేవ। ననుతర్హి పరిణతబుద్ధిభిస్సత్సు వేదశాస్త్రేషు కావ్యేషు కిమితి యత్నః కరణీయ ఇత్యపి నవక్తవ్యమ్. కటుకౌషధోపశమనీయస్య రోగస్య సితశర్కరోపశమనీయత్వే కస్యవారోగిణస్సితశర్కరా ప్రవృత్తిస్సాధీయసీ నస్యాత్ ।" అను వచనములతోఁ జమత్కారముగఁ గావ్యాతిశయమును విశదీకరించెను. ఇట్లు కావ్యాతిశయప్రతిపాదకములగు నాలంకారిక మూర్ధన్యోక్తులు వందలకొలది యున్నవి. అందుచేఁ గావ్యోపదేశము ఇదేశాస్త్రములకన్న మిన్నయని స్థిరపడుటవలన నయ్యది యే సార్థకము నావశ్యకమునని విశదమగుచున్నది.

(స[redacted]శేషము.)

గ్రంథస్వీకారము.

శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము వారిచే ప్రాచ్యగ్రంథమాల యందు ప్రచురింపబడిన ఈ క్రింది యమూల్యగ్రంథములు మా కార్య స్థానమునకు సాదరముగ నొసంగబడి స్వీకరింపబడినవి.

(1) కాశ్యపసంహిత - జ్ఞానకాండము (2) రూపకపరిశుద్ధి (3) ఆంధ్రకువలయానందము. (4) శృంగారసంకీర్తనములు. (5) శ్రీ వేంకటేశ్వరవచనములు. (6) శ్రీ వేంకటేశ్వరలఘుకృతులు.

శ్రీ దేవస్థానమువారు తమకు సంస్కృతాంధ్రాదిభాషలయందును, హిందూమతసంప్రదాయములందునుగల యభిమానముతో దిరుపతియందు సంస్కృతకళాశాలను, ప్రాచ్యలిఖితగ్రంథాలయమును, ప్రాచ్యపరిశోధకసంఘమును నెలకొల్పి వానికి సంబంధముగ నొక పత్రికను కూడ ప్రకటించుచున్నారు. అందమూల్యములగు వ్యాసములు, సంస్కృతాంధ్ర తమిళభాషలయందును, నానాగ్రంథములను ప్రచురింపబడు చున్నవి.

వీరి ప్రాచ్యగ్రంథమాలయందు వైఖానసాగమమును గూర్చిన అత్రిసంహితయందలి సమూర్తార్చనాధికరణమిదివరలో ప్రకటింపబడి నది. మరల నాయాగమమునకు ముఖ్యమగు కాశ్యపజ్ఞానకాండమను గ్రంథమిప్పుడు వెలువడినది. వైఖానసీయులకు కృష్ణయజుర్వేదాను బంధమగు కల్పసూత్రములేగాక వారి సిద్ధాంతములను, దేవాలయము లందలి యర్చనాదులను వివరించు మరీచి, అత్రి, కాశ్యప, భృగు సంహితలును ముఖ్యములైనవి. అందు మరీచికృతమగు విమానార్చన కల్పము, అత్రిరచించిన సమూర్తార్చనాధికరణమను గ్రంథము లిది వరలో ప్రకటితములు.

కాశ్యపజ్ఞానకాండము అష్టోత్తరశతతమాధ్యాయసంయుతమై పెక్కువిషయముల నుద్ఘాటించుచున్నది. గ్రంథప్రారంభమున భువననిర్మాణము, జంబూద్వీపవిస్తృతి, ఖండములు మొదలగునవి తరువాత వాస్తువిషయములు, విమానదేవసభాదికల్పనములు, ఆచార్యవరణము, భూమిశుద్ధి, దారుయిష్టకాసంగ్రహణము, బ్రహ్మస్వరూపము, ప్రాగవతారస్వరూపము, శూలస్థాపనము, నిత్యార్చనవిధి, అలంకారాసనస్నాపనవిధులు, అనాచార్యముల సంభవించు దోషములకు దగిన ప్రాయశ్చిత్తములు మొదలగునవి గ్రంథాంతమున అష్టాక్షరీమంత్ర కల్పము, తన్మహిమయు విశదీకరింపఁబడినవి. ఈ గ్రంథమునందలి విషయములు కేవలము వైఖానసులకేగాక తదితరులకు నవశ్యపఠనీయములు. వైఖానసాగమమును గూర్చియు సంహితలను గూర్చియు విపులమగు విమర్శగ్రంథము నాంగ్లమున బ్రకటించితిమని యుపోద్ఘాతమునఁ దెలుపఁబడినది. అట్టి గ్రంథమాంగ్లముననేగాక యందఱును దెలియునటుల నాంధ్రమునఁ గూడ బ్రకటింపవలయునని పరిశోధకాలయాధికారుల హెచ్చరించుచున్నాము.

(2) రూపకపరిశుద్ధి- ఇది అలంకారశాస్త్రమునకుఁ జెందిన విమర్శగ్రంథము. పండితరాజ దేశికశిరోమణులైన తాతాచార్య శిరోమణిచే రచింపఁబడినది. ఉపమారూపకాలంకారములను గూర్చి పెక్కు అలంకారగ్రంథముల పరిశీలించి వ్రాయఁబడినది. భోజుని సరస్వతీకంఠాభరణము ననుసరించి, 'సామాన్యాప్రయోగే' అను పాణిని సూత్రవివరణ మొనరింపఁబడినది. సంగ్రహముగ గ్రంథారంభముననే గ్రంథప్రయోజనమును వివరింపుచు గ్రంథకర్తలు పాదారవిందమనుచో రూపకమని పలువురంగీకరించియుండ, కొందఱు ఉపమయునగునని నిర్వచించియున్నారు. అది సమంజసముగాదు. దాని నుపపాదించుచు సహృదయరంజనమునకై రూపకపరిశుద్ధియను నీగ్రంథమును రచించితినని

తెలిపియున్నారు. ప్రాసంగికముగ దండి, వామన, భామహ, రుద్రటాది ప్రాచీనాలంకారికులమతములను, అప్పయదీక్షిత, జగన్నాథాది యర్వాచీనుల యభిప్రాయములును విమర్శింపఁబడినవి. ఉపమారూపకముల యాదార్థ్యస్థితిని దెలియఁగోరువారికిది మిక్కిలి సహాయకారియగు ననుట నిర్వివాదాంశము. వెల 2 రూప్యములు.

(3) ఆంధ్రకువలయానందము. ఉభయభాషాప్రవీణ కంభంపాటి సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే రచింపఁబడినది. విద్యార్థుల కుపయుక్తముగ సులభమగురీతిని మూలమునందలి విషయములు లలితమగు శైలి నాంధ్రీకరింపఁబడినవి. కాని క్లిష్టమగు నాలంకారిక శాస్త్రవిషయకములగు చర్చలతో గూడియుండుటచే, మూలము వలెనే కొన్నిస్థలముల పాఠకులకు కష్టసాధ్యమనియే చెప్పవగును. ఈ గ్రంథమువలెనే యిటీవల ప్రతాపరుద్రీయము, సాహిత్యరత్నాకరాది గ్రంథము లాంధ్రీకరింపఁబడినవి. కాని 'అనర్ఘ కీ మహాభాష్య వ్యాఖ్యా సారదమంజరీ' అనినట్లు క్లిష్టతమములగు మూలగ్రంథముల నాంధ్రీకరించిన వానిప్రయోజన మెంతవరకు సందేహాస్పద మగుచున్నది. మూలవిషయములను తగురీతిని సంగ్రహముగ దగిన యుదాహరణముల గైకొని వివరించి, విద్యార్థుల కుపయుక్తముగ స్వతంత్రరచనములనే యొనర్చుట మంచిదని తోచుచున్నది. ఈవిషయము నిపుణులగు పండితబృందమే నిర్ణయించునుగాక. అయినను విశేషపరిశ్రమ వహించి మూలభావములను శక్త్యనుసారము సులభమగుభాషను వివరింప ప్రయత్నించిన గ్రంథకర్తల ప్రయత్నమెంతయు బ్రశంసనీయము. వెల రు 3-12 0.

(4) శ్రీ వేంకటేశ్వర వచనములు.

(5) శృంగార సంకీర్తనములు.

శ్రీ తిరుపతి వేంకటేశ్వరస్వామి యాస్థానమున సంకీర్తనాచార్యులగు తాళ్లపాకవారి నెఱుంగని యాంధ్రవాఙ్మయాభిలాషు

లుండు టరుదు. వారి గ్రంథములలో ముఖ్యములగు అష్టమహిషీ కల్యాణము, పరమయోగివిలాసము, ఉషాపరిణయము లేగాక, చిన్న కృతులు పెక్కులు గలవు. వానిలో చాలభాగము దేవస్థానమున రాగిరేకులలో వ్రాయింపఁబడి శాశ్వతముగ జాగ్రత్త పఱుపఁబడినవి. దేవస్థానము వారిటీవల ప్రాచ్యపరిశోధనశాలయందు ఆంధ్ర వాఙ్మయ పరిశోధకులును, సుప్రసిద్ధ విమర్శకులగు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి వర్యుల సాహాయ్యముచే అన్నమాచార్యుల శృంగారసంకీర్తనములను, పెదతిరుమలాచార్యుల శ్రీవేంకటేశ్వరవచనములను ప్రకటించి యున్నారు.

శ్రీ వేంకటేశ్వర వచనములను గ్రంథమునకు శాస్త్రిగారు వ్రాసిన విపులమగు పీఠికయందు వచనరచనము, తద్భేదములను గూర్చి సోదాహరణముగను, సవిమర్శముగను వివరింపఁబడినది. మఱియు తాళ్లపాకవారు రచించిన గ్రంథములు, వారి వంశక్రమము దెలుపఁబడినవి. శ్రీ వేంకటేశ్వరవచనములు కృష్ణమాచార్యసంకీర్తనములను నామాంతరము గల్గిన సింహగిరివచనముల బోలియున్నవని శ్రీ శాస్త్రిగారు వ్రాసియున్నారు. ఈవచనములు సులభమగు శైలిని పెక్కు వేదాంతవిషయముల బోధింపుచు భక్తిప్రధానములై యలరారుచున్నవి. భావస్ఫురణము, అర్థగాంభీర్యముగలిగి తేటతెనుంగున మధురముగ రచింపఁబడిన యీగ్రంథము ఆంధ్రభాష యందుత్తమ వచనరచన దుస్సాధ్యముకాదని ఘోషింపుచున్నది. సహృదయు లందఱి మాధుర్యమును గ్రోలి యానందింతురుగాక. వెల రు 1-8-0

(6) శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు. ఇదియు శ్రీ శాస్త్రిగారిచే బరిష్కరింపఁబడిన గ్రంథము. ఇందు కొన్ని కృతు లసమగ్రము. కొన్నిటికి కర్తలపేర్లును తెలియుటలేదు. అయిననేమి యముద్రితములు. రచనానైపుణ్యముగలిగి సహృదయానందరంజకము లనదగును.

తరిగొండ వెంకమాంబ రచించిన శ్రీ రమాపరిణయము అను ద్విపదయు తుదిని జేర్చఁబడినది. ఇందు ముద్రితములు 9 గలవు. వెల రు 1-8-0. పై గ్రంథములు వలయువారు శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యపరిశోధనాలయ ముఖ్యాధికారులకు వ్రాయవలెను.

---

7. తోకచుక్క — అనంతాత్మకుల వేంకట సూర్యారామారావు.
వెల 0-6-0 లు.

ఇది ఖగోళశాస్త్ర విషయకమగు చిన్నగ్రంథము. ఇందు గ్రంథకర్తలు తోకచుక్కల స్వభావము, దానికి సూర్యకుటుంబమునకు గల సంబంధము, ప్రాచీన భూగోళశాస్త్రజ్ఞులు గుర్తించిన ధూమకేతువులు, వానివృత్తాంతము, ఖగోళశాస్త్రము మొదలగు విషయములెన్నియో సంగ్రహముగ వివరించియున్నారు. సులభమగు వ్యావహారికభాష నీగ్రంథము రచింపఁబడినది. అక్కడక్కడ కొన్ని పదముల కాంగ్లపదములును సులభగ్రాహ్యతకొరకు చేర్పఁబడినవి. గ్రంథకర్త లిట్టి చిన్నగ్రంథములనే గాక ఖగోళశాస్త్రమునుగూర్చి విపులముగ కథారూపముగ నుండునటుల గ్రంథముల రచింపవలసియున్నది. ఆంగ్లమున సర్-రాబర్టు బాల్ అను ఖగోళశాస్త్రజ్ఞుడు The story of the Heavens ఖగోళ వృత్తాంత కథయను గ్రంథమును కేవలము శాస్త్రజ్ఞులకే గాక సామాన్యులకుకూడ సులభముగ దెలియుటకై రచించియున్నాఁడు. దానినావశ్యముగ గొని యిటీవల పరిశోధనాఫలితముల కూడ జేర్చి హృద్యమగురీతిని పాఠశాలా విద్యార్థుల యుపయోగార్థము మన దేశీయ భాషలయందు గ్రంథములు రచింపఁబడవలసియున్నవి. ఇట్టి గ్రంథముల వలయుచోటుల ఫొటో చిత్రములను గూడ జేర్పవలసియుండును. ధూమకేతువులనుగూర్చి యాంధ్రమున దెలుపఁదగిన ముఖ్యవిషయముల వివరించిన గ్రంథకర్త ప్రయత్నమెంతయు బ్రశంసనీయము.

ఛందోదర్పణసమీక్ష.

(అనువృత్తము)

విద్వాన్-రావూరి దొరసామిశర్మకవి.

ఛందోదర్పణంబుపైఁ దరువాతి కవుల సవరణలు,

అనంతుని ఛందంబందలి లక్షణములందుఁ గొఱఁతపడినవానిని దోషములని తోఁచినవానిని దరువాతి లాక్షణికులు కొంతవఱకు సప్రయోగప్రదర్శనముగాఁ బూరించియు సంస్కరించియు నున్నారు. వానిం గొన్నింటి నీక్రిందఁ జెప్పెదను.

(1) త్రికారప్రాసము-

సంఖ్యఁ బలుకు త్రికారంబుఁ జనుఁ దకార
సదృశమై త్రికారప్రాస సంజ్ఞ గలిగి
అత్రివిక్రముఁ డభయప్రదాతయనఁగ
వాక్త్రిపథగోజ్జ్వలంబులు విష్ణుభక్తునకు. (1-45)

అని వ్రాసినాఁడు. ఈతఁడు కస్తూరిరంగకవి రంగరాట్ఛందమున 'సంధిఁబల్కు-త్రికారం'బను పాఠమిచ్చియున్నాఁడు, గాని యది సరిగాదు. ఇది సంఖ్యార్థక త్రికారంబుగాన రంగకవి పాఠమున కర్థము పొసఁగకున్నది. అనంతునే యనుసరించిన చిత్రకవి పెద్దన లక్షణసార సంగ్రహమున "ఒత్రిలోకస్తుత నీతిజ్ఞయును సంఖ్యఁ బలుకుఁ ద్రికారమన్ప్రాస సంజ్ఞ"యని రచించెను. అత్రివిక్రముఁడను శబ్దమున కర్థము పరివడలేదు ఆ త్రివిక్రముఁ డనియుండును. అట్టిచో నర్థమును సంఖ్యార్థకత్రికారప్రాసంబును సంఘటితములగును సంధిఁ బల్కను నను పాఠము రంగరాట్ఛందమున గోచరించుచున్నది గాని లక్ష్యమున 'ఆ త్రివిక్రముఁ'డను సత్పాఠమే వేయుచున్నది. 'వాక్+త్రిపథగ' అను రెండవ యుదాహరణములో సైతము సంఖ్యార్థక త్రికారమే యున్నది.

అప్పకవిసంఖ్యార్థక త్రికారమునకే చెల్లునను నీప్రాసలక్షణము తక్కుం గల ప్రయోగములకు సరిపడమిచేఁ దనగ్రంథమున నీపద్యమును జేర్చుకో లేదుగాఁబోలు !

(2) బిందుప్రాసము- పొల్లు నకారము బిందువై ధకారము నూఁదినప్పుడే యీప్రాసమునకుఁ బ్రయోగసిద్ధి యనంతుఁడు ప్రసాదించుట సరిగాదని "బిందువై పొల్లనాఁజెందు సంధులను గనందగు ప్రాసంబు బిందువగుచు (లక్షణ-1-65) నని సామాన్యముగా నన్ని హల్లులకుంజెల్లు నర్థమొసంగునట్లు చిత్రకవి పెద్దన సవరించియున్నాఁడు. ముద్దరాజు రామన, కూచిమంచి తిమ్మనలు పరుషసరళపరకంబగు ద్విత్వంబునకు బిందుత్వమొనను లక్షణమురచించి లక్ష్యంబు లుదాహరించిరే కాని యనంతుని ధకారసూత్రలక్షణమును విమర్శింపరైరి. రంగయకవి యనంతుని లక్షణమును జేర్కొని, బిందుపూర్వకంబులగు ధకారేతర హల్లులకును బ్రయోగంబులునూపి లక్షణము వ్రాసెను.

(3) అర్ధబిందుప్రాసము-పటలకుమాత్రమేయనంతుఁడు చెప్పినాఁడనియు, పరుషసరళంబులన్నింటికి ప్రాసము ప్రయోగములందుఁ గానఁబడుచున్నదనియు, నప్పకవియు నట్లే చెప్పినాఁడనియు ముందే తెలుపఁబడెను. చిత్రకవి పెద్దన 'అఱసున్న గలపక యరయ నిర్బిందువై, తేలినచోటను దెలియ వినుఁడు, దాఁటుఁ గేసరిసుతుఁ జేటిగుంపులఁజేనిఁ జాఁవుగా లంఘించియేపుమీఱ, నన నర్ధబిందువై యమరు ప్రాసంబగు' (1-65)

అని వ్రాసెను. పటలకుమాత్రమేయని సూత్రింప లేదుగాని యుదాహరణము లనంతుని ననుకరించి పటలకే యిచ్చెను. ఇందు మఱొక యంశము- 'మాటలేటికి మేటిలేఁటిఁ జేటి కనఁగ'నను ననంతుని పద్యమునఁ దాఁజేటిశబ్దమున 'టి' యుపవిభక్తిగాన నయ్యాది సార్థ

బిందుకము గాదని ముందు వర్ణింపఁబడినదిగదా. సార్ధబిందుకమని వాదించినచోఁ బెద్దనపద్యమునందలి 'దాఁటెఁగేసరి సుతుఁడేటిగుంపుల' ననుదళములోని 'ఏటి' (ఏఱు+టి) శబ్దమాపవిభక్తికాంతము గాన సార్ధబిందుకమై 'దాఁటె, ఏఁటి' అను రెండుచోట్ల నర్ధబిందువులుండి యుదాహరణము వ్యర్థంబగు. పెద్దన ప్రయోగమే యాపవిభక్తిక టివర్ణంబు సార్ధబిందుకము గాదని చాటుచున్నది.

కవిజనసంజీవనీకర్త రామన 'అర్ధబిందువు నిర్బిందువగు పదంబు, ప్రాసముల దీర్ఘములమీఁదఁ బలుకఁజెల్లు, మూఁడు మూర్తులు నేకమై కూడెనఁగ, సోఁకుమూఁకలనణఁచె నిశ్యోకుఁడనఁగ' అనుపద్యమున్, దానికిఁక్రింద 'అనంతుఁడు చెప్పినరీతిటపలకు మాత్రమే కాదు అన్నింటికిఁ జెప్పవచ్చును' (ప్రథమతరంగము) అనువచనము వ్రాసి విరాటపర్వములోని 'లోకము వంచింపందగు చీఁకటిరేయొకటె' యను ప్రయోగమిచ్చియున్నాఁడు. సర్వలక్షణసారసంగ్రహకర్త తిమ్మన రామనవలెనే యనంతుని లక్షణము సరికాదని చెప్పి పై రామననే యీక్రిందిరీతి ఖండించియున్నాఁడు.

అర్ధబిందువు నిర్బిందువగు పదముల
ప్రాసములు దీర్ఘముల మీఁదఁబలుకఁ జెల్లు
ననుచుఁ దగముద్గరాజు రామన వచించె
హ్రస్వములమీఁద నటువలె నలరురుదగ్రి. (2-19)

తిమ్మకవి రామననే ఖండించినాఁడుగాని 'నిడుపులు నరసున్నలు తమకెదమనుగల కచటతపల కిఁ బ్రాసములై దొడరును నిర్బిందువులొక్కెడ'నని రామన మతమునే చెప్పిన యప్పకవి లక్షణంబుగూడ దానిచే నవ్యాప్తమగుచున్నది. ఇట్లే యీసందర్భమున లాక్షణికులు భిన్న భిన్నంబులుగా లక్షణములు రచించిరి.

(4) సంయుత ప్రాసము- (అనంతచ్ఛందము)

గీ. పాదు నూరు ప్రోలు బహువచనంబులై
పరఁగుచుండు నూఁదిపలుకునపుడు
తేల్చిపలుకునపుడు దీపించు సంయుత
ప్రాసమిరు తెలుఁగులఁ బద్మనాభ. (1-55)

గీ. పాళ్లు మనుజులెక్క- నూళ్లుగాఁ దొడఁగెన
య్యూళ్లు మిగుల బలసెఁ బ్రోళ్లుగాఁగ
భాగ్యవంతుఁడేలు పాళ్లును నూళ్లును
ప్రోళ్లునయ్యెబ్రాతె కూళ్లిచటను. (1-56)

గీ. తెలుఁగునందు లేదు లలిఁగ్రిందినుడి గుర్చ్రుఁ
గుర్మెక్రనాఁగ రేఫకొమ్ము గాని
ప్రాసమైత్రి చొరదు దా సంయుతప్రాస
మగును రేఫ నియమ మనుసరించి. (1-57)

క. ఈక్రిందటి రేఫలు పయి
పై బ్రాయుచుఁ జేలి ప్రాసమగు సంయుక్తం
బాకూర్ర పక్రభంజమున
వాకుర్వ్విబె గజము భక్తవత్సలునంగన్. (1-58)

ఇందుఁ దొలి రెండు పద్యము లొక విషయమును, మరిరెండు పద్యములు మఱొకవిషయమును జెప్పుచున్నవి. (1,2 ప) పాదు, ఊరు, ప్రోలు శబ్దముల బహువచనములు పళ్లు, ఊళ్లు, ప్రోళ్లు. ఇవి సంయుక్తములు. వీనికిఁ బరస్పర ప్రాసమైత్రి రెండవపద్యమునఁ జూపఁబడినది, సరియే. నాల్గుపాదములందుఁ బ్రాసమున హల్లు లేక రీతినుండవలయు; సంయుక్తాక్షర మొకటియున్నఁ దక్కిన చరణంబులందు నాసంయుక్తమే యుండవలయు, ననునవి ప్రాససామాన్య లక్షణములు. పై రెండవ లక్ష్యపద్యము ప్రాససామాన్య లక్షణమందే గతార్థమగును

గాన దీనిని మఱలనేల చెప్పవలయునను సంశయ ముప్పతిల్లెడుఁ గాని లక్షణంబును బరికించినచో 'ఊఁదిపలుకునపుడు తేల్చి పలుకునపుడు దీపించు సంయుతప్రాస'మను దళమున కర్థము వేఱుగానున్నది. అనంతుని లక్ష్యంబున నూఁదుతేలు పలుకు సంయుతముల ప్రాసమైత్రిగాన రాదు. అందుఁ గలవన్నియు నూఁదిపలుకఁబడునవియే. ఈవిషయము చిత్రకవి పెద్దన లక్షణసారసంగ్రహములోని యీక్రింది పాదములచే నిస్సంశయముగా స్పష్టమగుచున్నది.

"పాడునూరునుబ్రోలుఁ బాళ్లు నూళ్లుఁ
బ్రోళ్లును మొగులు మొగుళ్లను నివిమొదల్
బహువచనములైన పట్ల నూఁది
పలికినప్పుడు తేలఁబలికిన సంయుత
ప్రాసంబుద్వివిధమై పరఁగుఁ గృతుల."

ప్రోలు మొగులు శబ్దముల బహుత్వములు ప్రోళ్లు మొగుళ్లు. ఇందు మొదటిది దీర్ఘపూర్వక సంయుతము; రెండవది హ్రస్వపూర్వక సంయుతము. ఇవియే యూఁదితేల్చి పలుకఁబడునవి. వీనికిఁ బ్రాసమైత్రి ఘటిల్లుననుట సంయుతప్రాసము.

అనంతామాత్యుని సంపూర్ణముగా ననుసరించినవాఁడు పెద్దన. ఇయ్యంశము జూపుటకిది స్థలముగాదు గాన నారచించెడు లక్షణసారసంగ్రహ విమర్శనమునఁ జూపెదను. అనంతుఁడిచ్చిన పాడు-ఊరు ప్రోలు శబ్దములల్లె గ్రహించి పెద్దన తేల్చిపలుకు నుదాహరణము లేమిచే మొగులు శబ్దంబొసఁగి కొంతపడిన దోసంబును సవరించినాఁడు. అనంతుఁడు ప్రాససామాన్యలక్షణనిర్దేశంబున "పత్తిగమనఁ దన నఘోక్షుఁడన సంయుతాక్షరాది చెల్లు నసమగురువు" (1-32) అను పద్యమును రచించియున్నాఁడు. ఇందే సంయుతప్రాసంబులోని యభిప్రాయంబు చెప్పఁబడియున్నది. ఇట్లుండఁ బునరుక్తిగా నేల యనం

కుఁడు సంయుత ప్రాసంబు వర్జించెనో శోచనీయము. ఏతాదృశం బగు నసంగత మార్గంబును దిలకించియే పెద్దన 'జడ్డకు జడ్డయునగు నుఁజేసి ప్రాసముంచుట సమప్రాస నామంబగు'నని సామాన్యలక్షణంబు దెల్పి దానిక్రింద నీవిశేషలక్షణమును (సంయుతప్రాసము) జెప్పినాఁడు. అనంతుని మార్గమును దర్వాతిలాక్షణికు లెవ్వరు ద్రొక్కలేదు. (3,4 ప) తెలుఁగులందు వట్రువసుడి లేదు, క్రావడిగలదు. క్రావడితోఁ జేరిన హల్లు సంయుతాక్షరముతోనే ప్రాసమైత్రి నొందునుగాని వట్రువసుడితోఁ జేరిన హల్లునకుఁ దన్మైత్రి చెల్లదని దీనిభావము. 'వాక్రుచ్చు, ఆకృష్ణ' యనుశబ్దములలో వినికి కేకరీతిగాఁ దోఁచును. వినికిఁ బ్రాసమైత్రి నిషిద్ధమని యనంతుని యభిప్రాయమై యున్నది. తెనుఁగుపదములోని రేఫసంయుతాక్షరము సంస్కృతపదములోని యట్టి రేఫసంయుతము తోడను, రేఫసంయోగమాదియందుఁ గల శబ్దములు రేఫసంయోగము మధ్యఁగల సంస్కృతాంధ్ర శబ్దములతోడను ప్రాసమైత్రినందునని నాల్గవపద్యములోఁగల 'ఈక్రింది... సమమై క్రాలుచు... ఆక్రూర... వాక్రువ్వ' అను నుదాహరణములు దెలియఁజేయుచున్నవి. జడ్డకు జడ్డసమముగా నుంచవలయునను వాక్యముచేతనే యివి గతార్థములగునని పెద్దన సంయుతప్రాసముక్రిందఁ జర్చింపఁడయ్యె. మఱి తరువాతికవు లేరుం దీనిందలపెట్టరైరి. అప్పకవి ప్రాసభేదముల సంఖ్యఁ బెంచుతలంపుగల వాఁడుగాన ననంతుని పద్యములనుకరించి యిట్లు వ్రాసికొనెను.

గీ. సుడులు తెలుఁగులందుఁ బొడమవా కైవడి
వ్రాలు కొమ్ము క్రావడులు గాన
రేఫయుత సమాఖ్యఁ గృతులఁ బ్రాసములగు
సారిదిఁ దమకుఁ దాము సుడులఁ బాసి (అప్ప 8-328)

క. ఈకా్ర పలుకునకు సమ
మై క్రాలుచుఁ దేలి ప్రాసమగుఁ జనతనకే
శ్రీ క్రొమ్ముడి సౌందర్యము
వాక్రువ్వందరమె యురగవరునకు నైనన్ (అప్ప 3-324)

అనంతుని పద్యము లట్లే యనుకరించుచు నప్పకవి సంయుత ప్రాసమునకు రేఫయుత ప్రాసమన్నాఁడు. ఉదాహరణ మనంతుని పద్యముం బోలినదే.

(5) ప్రాదియతులు—

క. ధరనుపసర్గలు ప్రాన్వవ
దురపాభిప్రతి సునిన్యుదుప పర్యధిసమ్
నిరతి పరాజపులిరువది,
పరాజపులుచొరవు తెలుఁగుబాసను నెందున్. (అనంత 1-93)

ఇందుఁ దెలుఁగుబాసయనఁగా దత్సమమనియే గ్రహింప వలయును. అచ్చాంధ్రమునఁ బ్రాద్యుపసర్గలు లేవుగదా! తత్సమ భాషయందు 'పరా, ఆజ్, అపి అను నుపసర్గత్రయము లేదని యనంతుఁడు చెప్పె 'అపి' తెనుఁగున లేదుగాని 'పరాజులు' గలవు. భీమన యుపసర్గవింశతికి వళ్లుభయము చెల్లునని వ్రాసెనే కాని పరాజ పినిషేధము వచింపఁడయ్యె. సులక్షణసారమందును, కూచిమంచి తిమ్మన సర్వలక్షణసారమందును భీమన చెప్పినంతయే కలదు. ముద్రిత కవిజనసంజీవనియం దుపసర్గల కుభయయతి చెల్లునని మాత్రమున్నది. చిత్రకవి పెదన యనంతుని మతమువాఁడుగానఁ బరాజపినిషేధము వచించె. కడకప్పకవియు నుపసర్గవింశతి పారాయణశ్లోకము రచించి 'ఆంధ్రేషు తుఁ జేరసి పరాజపులు మూఁడుగాక' యని యనంతా మాత్యుని లక్షణమునె యాధారముగాఁ గొని చెప్పెను. అనంతునకుఁ

బూర్వోఁడు విన్నకోటపెద్దన 'అప్యాచ్ అను నిరూపణ మప్రసిద్ధ' మని రెంటినిమాత్రము నిషేధించె.

పరాశ్రము పరాయణాది శబ్దంబులందు 'పరా' యున్నదిగదా? విన్నకోటపెద్దన యిచ్చిన యీ క్రిందిపద్యములో 'పరా'యనుట కుదాహరణములుగలవు.

రిపుల విశసించుచోటఁ బరేతనాథుఁ
డుర్వి రక్షించుచోటఁ బరోక్షభుజుఁడు
(కావ్యా-చూడామణి-7-ఉల్లా-49-ప)

రంగరాట్ఛందమునఁ గస్తూరిరంగకవి పాగు లిట్టిదానికిఁ బ్రయోగము లొసంగియున్నాఁడు. అగాని కుతము నేదియు ని షేధము గాదు. పరాఙ్ముఖుకు (పరా) పరాయణ పరాశ్రమాదులు (అచ్) అలాపము, (అపి) అవ్యయము లక్ష్యాలుగా రంగకవి యొసంగియున్నాఁడు ఇందు మొదటిది నిర్వివాదంబు. మూఁడవదానికిచ్చిన యుదాహరణములు:-

"శయధృతి ఫణిపలయ భవా
వ్యయ విహిత విశుద్ధసంవిదాత్మక"
"జయ విజయ వినుత జనా
వ్యయ దూరానంద రూప భాసుర"

ముద్రణమున 'అవ్యయ' యనియే కలదు. రంగకవి 'అపి'కి లక్ష్యములుగాఁ బైపద్యము లొసంగియుండుటచే 'అప్యయ' అనియే యుండఁజనును. అప్యయ మనుపదము తెనుఁగు నిఘంటువులందును గొన్ని సంస్కృతకోశములందును గానరాదు. దీనిప్రయోగ మాంధ్రమందప్రసిద్ధమే. ఆప్టేనిఘంటువందు అప్యయము (అపి+అయము), అప్యయనము (అపి+అయనము), అపీతి (అపి+ఇతి) మున్నగు శబ్దములుగలవు. ప్రళయమని వీనికర్థము. వీనికిఁ బ్రయోగములు-

స్వాప్యయాత్ - బ్రహ్మసూత్రము 1 అధ్యా 1 పాద 10 సూ;
అపీతౌతద్వత్ప్రసంగా దసమంజసమ్ - బ్రహ్మ - 2-1.4;
స్వమప్యీతో భవతి - ఛాందోగ్యోపనిషత్తు

రంగకవి యుదహరించిన పద్యద్వయము వరుసగా పెద్దన హరికథాసుధారస, నాచనసోమన హర(రి) విలాసకృతులలోఁ గలవని యాదు వ్రాయఁబడియె. ఏతద్గ్రంథములు నామమాత్రావశిష్టములు. ఏది యెట్లున్నను బూర్వలాక్షణికులు చెప్పని యీయుభయయతిప్రయోగము బ్రకటించిన రంగకవి పరిశీలన ప్రశంసింపఁ దగ్గది. ఇఁక రెండవ దానికిడిన యుదాహరణములు వరికి తము.

"జాలికడియాన యతి మధు
రాలాపములనియె నాదరణమున వినఁగన్ ..."

(అల్లసాని పెద్దన హరికథాసారము.)

"మాసితిలక సజ్జన సం
తాన మహీరుహా! భవత్సదాలాపము..."

(నాచన సోమన హర(రి) విలాసము.)

ప్రాదియతి యుభయయతిభేదము. ఉభయయతి యనఁగా స్వరవ్యంజనముల రెంటికి యతిమైత్రినుంచుట. 'ఉపసర్గములల తలల స్వరములతోకిన వాని కవ్వలను గలుదు నచ్చుటున హల్లునఁ బ్రాది యతి యనంగ' నని యప్పకవీయములోఁ గలదు. ఉదా- ప్రాప్తి (ప్ర+ఆప్తి.)

అబ్జయోని రజోగుణప్రాప్తిఁ దనరె ....
పద్మనాభుండు సాత్త్వికప్రాప్తిఁ దనరు. (అప్పకవి)

పై ఆలాపశబ్దములో అజ్మైపై స్వరము రాలేదు. ఈఅజ్ మధుర సుధాశబ్దములకుఁ బరముగా వచ్చియున్నది. పై రంగకవి పద్యములందు- ఇది 'భాను సహస్రభాసివృషభాధిపుఁ డను' ఛందు యుతించోలిన దే కాని ప్రాదియతి కాఁజాలదు. అజపులకుఁ దగినప్రయోగము లు

లభింపమిం జేసియే చక్కఁగాఁ బరిశీలించి విన్నకోట పెద్దన యారెం టిని నిషేధించె నప్పటికిని బ్రయోగము చూపఁబడియె. ఇఁక ఆద్యునకుఁ బ్రాదియతి విధానమును గూర్చి యాలోచింతవారము. స్వరవ్యంజన ములు రెండును కలసినచోట నుపసర్గలు హలంతములుగానో (సమ్, దుర్- మొ) హలుపసర్గములుగానో (అపి అభి, అధి- మొ) యుండ వలయు. అటి సమాసము వేఱై యున్నచో చూపునకు హలంతముగా నున్నను సమాసమున నచ్చు లుప్తమగును. ఈ పువ సంహిత యందలి వ్యంజనమునకే. అందుచే సుధాశు యతివిధానము దీనికిఁ బొసఁగదు ఇట్టి రీతిచేత ఆరుని ఘోషము నిరూపింప నగును.

(6) భిన్నయతి—

క. అంచిత తిలకము శ్రీధ
రించెను నవఁగ జగణమధ్యరేఫ విరతి యా
నంచిత తిలకము ధరిధరి
యించె నగఁగ భిన్నవిరతి సత్యమునచ్చున్. (అనంతుఁడు)

'ధరియించె, ధరించె' అను శబ్దములందు భిన్నాభిన్నరూపము లతో నిత్యముండును. అభిన్నముగా నున్నచోట్లను హల్లునకు యతి మైత్రి; అది భిన్నమైనచో భిన్నముగా నున్నపు డచ్చునకు మైత్రి; ఇది భిన్నయతి. భీమన విన్నకోట పెద్దన లీయతిని జేర్కొన్నట్టు లేదు. ఉప లభ్యమాన చ్ఛందోగ్రంథములలో ననంతుఁడే తొలుత నీయతిని మొదలుపెట్టెను యొన్ననగుచున్నది. అప్పకవి యనంతుని భిన్న యతిని గ్రహించి 'ధరించెననఁగ జగణమధ్యరేఫవిరతి' యనుదళము నకుఁ బెఱయతి (అభిన్నయతి) యని నామకరణము గావించె తక్కిన లాక్షణికు లిది యనవసరమని శాంబోలు మానివేసిరి.

కస్తూరి రంగకవి యనంతుని పై పద్యమును దన ఛందమున వ్రాసికొని "ధరించె, ధరియించె... అను నీమొదలయిన శబ్దములున్న మధ్యాక్షర విరళములగును గనుక అచ్చుకు హల్లుకు యతి చెల్లు ననుట" అని వివరించి యీక్రింది స్వీయలక్ష్య మొసంగినాఁడు.

క. "ఆనంద రంగనృపతి య
హీన ధరాభారమున్ ధరించుటచే ని
మ్మానవపతినిన్ సారె క
హీనప్రముఖులొనర నుతింతురు ప్రేమన్.

ఇందు ధరించు నుతించుటకు స్వరము విరుగకున్నను హల్మైత్రి పాటింపఁబడినది. రంగకవి మతము సరియె కాని, యనంతుని పద్యమునకును దన మతమే యర్థముగా నిర్వచించుట యెట్లో తెలియకున్నది.

ప్రస్తుతము ముద్రితమై ప్రచారములోనున్న సులక్షణసారమందు భిన్నాభిన్నయతులు రెండు ప్రత్యేకములుగాఁ గలవు. అందు ముద్రాక్షరమాదములు పెక్కులున్నవి; వానిని జర్చించుట యిందుఁ బ్రసక్తము గాదు. మనకుఁ గావలసిన భాగమాత్రము స్వీకరించి చర్చించుకొందము.

(భిన్నయతి)—

క. అంచితతిలకము శౌరిధ
రించెనన్ జగణ మధ్యరేఫ విరతియై
యంచిత తిలకము శౌరి ధ
రించెనన్ భిన్నపదికి నిత్యమువచ్చున్.

(అభిన్నయతి)—

క. ఇంచియును నచ్చుహల్లు ను
దంచితముగ సంధిగూడు నప్పుడభిన్నం
బెంచఁగ బాలుఁడు హరిఁ బలి
కించెననన్ రెండుఁ జెలు నెలమిం గృతులన్.

ఇందు భిన్నయతికిఁ గల యుదాహరణ మనంతుని పద్యమే. అందుత్తరార్థమునఁ గొంత మార్పు గలదు. సులక్షణసారకర్త 'ధరించు' అను శబ్దములో నింపుగాగను సంబంధియగు ఇకారమున్నది గాన నజ్ఝల్లు లుభయము యతిమైత్రి నొందునని చూపుచున్నట్లు దెలియవచ్చెడు. భిన్నయతియందే యాభవము చెప్పఁబడియుండఁగా మరల నభిన్నయతి శీర్షికక్రింద నట్లు 'పలికించు' శబ్దమునకుభయ

యతి చెల్లు ననుటలో నర్థమేమి యని శంకింపవచ్చును. అందులకు సమాధానము వక్కాణించెద. భిన్నయతి యెడయతియను ననంతామాత్య కవుల సరణికి సులక్షణసార కర్తృప్రోక్తంబగు భిన్నాభిన్నయతులు సరిపడవు. ఇంచుకాగమస్వరము విరుగు (భిన్నమగు) రూపముగల 'ధరియించు' ఇత్యాదులగు శబ్దములు ఉభయమును యతిమైత్రినందుట భిన్న యతి యనియు, నట్లించుక విరుగని (భిన్నముగాని) శబ్దంబులలో స్థితి ఉభయమునకు యతిమైత్రిం గూర్చుట యభిన్నయతి యనియు సులక్షణసార రచయిత తాత్పర్యమై యుండును. అట్టి మతమే యతని గ్రంథమున వెలయుచున్నది. కాని యందలి పద్యములు దోషభూయిష్ఠంబులు. వానిని సవరించి వివరింపఁ గడంగినఁ బెద్దగ్రంథంబగు. ఈ భిన్నాభిన్నయతి విమర్శ నా వ్రాసిన సులక్షణసారవిమర్శనమున విస్తారంబుగాఁ జర్చింపఁబడి యున్నది. మహాకవి ప్రయోగపరిశీలనముచే సులక్షణసార లంగరాట్ఛందఃకర్తలనంతాదులంబలెఁగాక యించుకాగమ సంయుత ధాతువుల కుభయయతి ననుశాసించిరని తలంపవలయు. ఏ నిట యెఱిఁగినంతలో మహాకవి ప్రయోగములు పెక్కులు గలవు గ్రంథవిస్తరభీతిచేఁ గొన్నిటిం జూపెద. వీరలు దైవశక్తిఁ బ్రభవించిన వారనుటేమి సందియంబీ రమణీయకాంతి సుషమ సంగఁ కాలు...(భారత- ఆది -5)

ఏనుదియ్యమున నటించిన (నృసింహ పురా- 1)

పాటించి ధరించి పొందు ఘటిల్లుంచి (భాస్కర- యుద్ధకాండ)

ఇరవు గదా భారగని భుజించుట యొప్పున్ —(పద్మపురా- 2)

ఏమంటి పాదుకలనుట గణింపఁగ (భాగవత- దశమ- ఉత్తర)

మించి యదించిన రిపుల హ
రించక పరిత్రి యీ మహీతల మెల్లన్
నించక దీనాలదయఁ బో
షించక ప్రఖ్యాతి కలుగునే సంనాథా (దశకుమారచరిత)

ఎఱిఁగి నిక్షేపముగ నడఁగించు టుగవు (పంచతంత్ర-నంది)

ఇచ్ఛకు వచ్చినట్టుల చరించెడు వారలు (ఉద్భటారాధ్య- 1)

రంగకవి యుదాహరించినవి—

భరించెద గోవర్ధనాద్రి నెలచే (అథర్వణచ్ఛందము)

ఇచ్చ నొకింతయేనియుఁ జలింపక (రాజశేఖర చరిత్ర)

చలింపక యనిలోనఁ జెగిసె నెవ్వఁడు (హరికథాసారము)

(7) యుక్తవికల్పయతి—

నలి జకారహల్లితరానునాసికాఖ్యఁ
గదిసి తత్పంచమముగా వికల్పవిరతి
గలుగుఁ జక్రివల్ల వసుధ్యజ్ఞ్యథుఁ దనంగఁ
గమలనేత్రుండు సకలదిఙ్మహితుఁ డనఁగ (అనంత.)

నలి గకారహల్లను పాఠము సాధువు. ఇప్పాఠమే సులక్షణసార రంగరాట్ఛందములఁ గలదు కకారమునకు (దిక్) ననునాసికము పరమగుచోఁ (మహిత) దద్వర్గానునాసికము (ఙ్) వికల్పముగా నాదేశ మగును. (దిగ్మహిత, దిఙ్మహిత) దిఙ్మహిత యనురూపమున జకారమ కారములకేని, క కారమునకే కాక, కచటతపవర్గాక్షరములన్నింటికిఁ జెల్లును. అనంతుఁడొక్క కకారమును మాత్రమే పేర్కొనుట యతని పరిశీలనలోపము. ఈవికల్పయతిసూత్రమే యనంతునీ వికల్పప్రాసమునకు నన్వయించుచున్నది చూడుఁడు.

గీ. సానునాసికతా వర్గహల్లులకుఁ ద్వ
తీయములు వికల్పప్రాసమై యెలర్చు
ప్రాఙ్నగంబుపై రవిదోఁచె నగ్నివోలెఁ
బ్రాజ్ఞ్యముఖుండై నుతించె నీవాగ్మియనఁగ (1-50)

ఇందు వికల్పసూత్రవ్యాజమున ప్రాఙ్నగ- అగ్నిశబ్దములకుఁ బ్రాసము సంఘటితమై యున్నది.

అనంతామాత్యుఁడు వికల్పప్రాసమునఁ బైని నారచించినట్లే వర్గవాల్లులకు నన్నిటికిఁ జేర్కొనియెఁ గాని యుక్తవికల్పయతికిం దొకట కకారమే గ్రహించె. ఇది యతని యవిచారమూలకమని తలంచెద.

చిత్రకవి పెద్దన యిట్లు వ్రాసెను.

గీ. సంధులను రెండు రూపముల్ జరగు వర్ణ
మున వికల్పాక్షరయతులు దనరుఁ గృతులఁ
దలఁపు రాముపై నిడిన సన్మతివి యౌ వ
భంజితాసురసముదాయ యాంజనేయ (లక్షణ)

పెద్దన కకారమని నిర్దేశింపక వ్రాసెను. ఇందు మఱొక విశేష మున్నది. అనంతుఁడు జగద్ధితాదిశబ్దముల సంహితతో హకారము లోపించుటచే నట్టివానికి హకారమొండె, నాదేశవ్యంజనమొండె యతి ఘటనాయోగ్యం బగునని వికల్పయతి పేరిడుటచే 'నలిఁ గకారవల్ల' ను దానిని యుక్తవికల్పయతి యనవలసివచ్చె. పెద్దన రెండు వేర్వేరుగాఁ జెప్పక వికల్పయుక్తవికల్పములు రెండు గ్రాహ్యమగు భంగి 'సంధులను రెండురూపము' లను పద్యము రచించె.

అప్పకవి యనంతుని వికల్పయతికి నంత్యోష్మసంధియతి నామంబిడి యుక్తవికల్పమును వికల్పవిరమణమని పేర్కొన్నాఁడు. వికల్ప విరమణమున 'యరోనునాసికేనునాసికోవా' యను పాణినిసూత్రంబును వ్రాసి 'సంధులతుకునపుడు రెండువిధముల రూపంబులుండెనేని రెండు చెల్లు' నన్నాఁడు.

అప్పకవికిఁ దరువాతివాఁడగు కూచిమంచి తిమ్మకవి యనంతుని యుక్తవికల్పయతి మార్గమే మూలముగాఁ గొని యింకను వికల్ప ప్రాసములోని కకార పరకవకార సంధ్యుదాహరణమును (ప్రాజ్ఞ గము) గ్రహించి, కకారమునకు 'నమలు' పరంబులగుచోట సంహిత యందు వికల్పయతి యగునని యిట్లు రచించెను.

గీ. పలికి గకారహల్లు నమలతోఁ బొసఁగి ది
జ్ఞగణము దిగ్గణంబు నాఁగ వాఁ జ్ఞ
నము లు వాగ్జనము లు నాఁగఁ గబ్బముల వి
ఖ్యాతులు రెంటఁ గలుగునళీవ.

(సర్వలక్షణసార. 2–56)

(౮) అభేదవిరతి– ప్రకట పకారవకార ద్విత్వమునకుం జను సభేదవిరతి యని యనంతుఁడు ఛందోదర్పణమున యతిమైత్రి నడిపెను. ఈయభేదయతి గూర్చిన విస్సకోట పెద్దనలు చెప్పలేదు. చిత్రకవి పెద్దన 'పఫబభవ' లకు యతిమైత్రి చెప్పినాఁడు.

గీ. పృథివి సుకవులు వపయో రభేదయనెడి
పలుకుచేఁ బఫబభలవి వాఁకఁ గృతుల
వితతు లున్నవి రవిగా యభేదయతులు ...

'వబయోరభేద' యనియే ప్రసిద్ధమయ్యెఁ బెద్దన వపయోరభేదయని పేర్కొనె. రంగరాట్ఛందములోఁ బేర్కొనఁబడిన యీ క్రింది నన్నయభట్ట లక్షణసారమున వబయోరభేద యనియే కలదు.

క. వపయోరభేద యనియెడు
నెపమునఁ బఫబభలు వాణి నిలిచిన యెడలం
దపమి పవళ్ళఁ గృతులం
దుపనిషదుచితార్థ సూక్తియోసరుటవఃసగా.

ఈపద్యమే ప్రస్తుత ప్రచారములోనున్న సులక్షణసారములోఁ గలదు. గాని తొలిపాదము 'వబయోరభేద' యని యున్నది. అట్లున్నఁ బ్రాస భంగమగు మాద్దరాజు రామన 'యతుల వకారపవర్గ ద్వితయాభేదంబు చెల్లు' నని యనంతుని పకారమును పవర్గముగా మార్చెను. ప్రయోగ పరిశీలనంబుచేఁ దరువాతి వారందఱు పఫబభవలు చెల్లునని రచించినారు. "కృతుల పఫబభలు వాకుఁ యతినిలుప సభేద విరతి" (సర్వలక్షణసార సంగ్రహము– తిమ్మకవి) యతిసంఖ్యను పెంచు తలఁపుగలవాఁడగు నప్పకవి వబల కభేదవిరతియనియు, వపబభ వలకు సభేదవర్గయతి యనియును నామకరణము చేసెను. పూర్వలాక్షణి

కులలో ననంతుఁడే తరువాతివారలకీ యభేదవిరతిని జూపుటయందు మార్గదర్శకుఁ డనవచ్చు. భారతాదులలో 'పవ'లకే కాక 'వఫబభవ' ల కన్నిటికిఁ బ్రయోగములున్నను బరిశీలింపక యనంతుఁడు పవలకే యభేదయతి చెప్పెనని గ్రహింపనది.

ఇట్టి పరస్పరభేదములుండుటకుఁ గొంతవఱకు లాక్షణికుల పరిశీలనలోపమే మనక తప్పనిదిగాదు.

(9) కృత్యాది విసర్జనీయాక్షరములు- (అనంతుఁడు.)

క. పురశరరసగిరి రుద్రుల
నరయ నకచటతప లిడుట యనుచిత మాద్యా
క్షరములును రసభజంబులుఁ
బరిహరణీయంబులాకృతిఁ బంకజనాభా. (1-26)

క. మొదలను కఖజలు చఛడలు
దథలు వు భయశక్షమలు తగదుపవర్ణా
స్పదములు గా నుండిన మే
లొదవించును స్వరములెల్ల నుత్సవకారుల్ (1-27)

ఇందు మొదటిపద్యము సులక్షణసార రంగరాట్ఛందములందు గ్రహింపఁబడి యున్నది. అందుఁ బూర్వార్థ మిందున్నట్లే యున్నదిగాని యుత్తరార్థమునఁ గొంత మార్పుగలదు. 'ఆద్యాక్షరములు నరచభజంబులు పరిహరణీయంబులు' అని యందలిమార్పు.

'పురాత్త్రరసగిరి రుద్రైష్వకచటహా మాతృకా నింద్యాః' అను పాదము నన్నయచింతామణిలోనిదిగా నప్పకవి రచించి వివరించియున్నాఁడు. అనంతుని పకారమున కిందు హాకారమున్నది. ఉత్తమగండచ్ఛందమునఁ గల 'అకచటహా లనఁగ నైదును బ్రకటంబుగ ఋతుల గిరుల బహ్మ నొక్కింటన్' అను పద్యము రంగరాట్ఛందమున నుదాహరింపఁబడియున్నది. ఇందును బై శ్లోకమతమే వెలయుచున్నది.

పై అకచటత(హ)లు, రసభజములు- (నరచభజములు)- పద్యాదిఁ బరిహరణీయములని యనంతుని ప్రథమ ద్వితీయ తరదళార్థము.
[illegible]మున క ఖ జ ఛ ఫ ఢ ద ధ [illegible] క్ష స లు.

(౪) చిమ్మపూడి అమరేశ్వరుడు—విక్రమసేనము.

సీ. సా[illegible]ధికశతవృద్ధు చక్రింబు [illegible]
జరగవు రథమున సంఘటించి
యుదకంబు[illegible]కున కొల్వ[illegible]ంబు
చేతికి [illegible] విల్లు
గరి[illegible]
ము[illegible] చిల్వనారి
మే[illegible] [illegible]
[illegible] మానములు
నిట్టి[illegible]
ద్రిప్పు [illegible]
యను [illegible]
చిత్త మిగులొత్త [illegible]. 1

చం. [illegible] మో
మ[illegible] యాస్యము
[illegible] ను
బ్బున [illegible] త్రి[illegible]క్కులు మానదు నీవుతన్.

సీ. భట్టనారాయణ [illegible]
లబ్ధ[illegible] జేయు
బాణప[illegible]గ్భామినీ[illegible]మం[illegible] విశా
రదుల కలంకారరమణఁ జేయు
రాజశేఖర భారతీజహ్నుకన్యక
సుకవీంద్రులకు భావశుద్ధిఁ జేయు
మాఘవాణీశీతమారుపగతి [illegible] ర
మతులకు రోమోద్గమంబుఁ జేయు

నని మెఱింగి వారియడుగులు దలఁచి న
మస్కరించి దండి నమ్మురారి
వామనుని గుణాఢ్యుక్షేమేంద్రు నిల
నలంకారవిదులఁ దలఁచి గారవమున. 3

సీ. ప్రత్యగ్ర రచనాతి భాసురప్రాసాద
నిర్జిత గోత్రావనీధరంబు
ప్రాకార శిఖరాగ్ర బంధుర మణిగణ
ద్విగుణిత తారకా విభ్రమంబు
పరిఖాజలాంతర ప్రతిబింబితద్రుమ
స్మారిత పాతాళ భూరుహంబు
వరపుష్ప సారభావర్జిత మధుప శో
స్వీకృతాశా వారణేంద్ర గండ
మప్సరః స్పృహణీయ లీలాతిశయవి
లాసినీజన నేత్ర విలాస జనిత
కుసుమ శరబాణవైఫల్యమసదృశార్థ
నిర్జితాలక యుజ్జయినీపురంబు.

తే. గీ. తరులువడి యుత్తరాయణ దక్షిణాయ
నముల రవి చేర నిడిసిన పరవలట్లు
మెఱయఁ గనుఁగొనఁ గొమ్మలు మింటి కిడిన
కుదురువిధమునఁ దనరారుఁ గోటమీఁద.

చం. కొలఁదికిమీఱఁ బెద్దయగు కోట తనర్చున వస్తుసంతతో
జ్జ్వలతరసత్ప్రభా తరవి చంద్రరుచుల్ సొరనేరకున్న సం
ధ్యలు దివసత్రియామములు తత్పురిపౌరజనం బెఱుంగుఁద
మ్ములమువవిన్ విహంగగతిఁ బూవులతావి రతిప్రసంగతిన్.

తే. గీ. ఇట్టిపాప యిల్కుండేలు మట్టియనుచు
జనులు కనుకని పలికెడు చందమామ
నడిమి మచ్చకు నెఱిఁగి పేరిడఁగ నేర్తు
రప్పురమున మేడలపయి నాడుసతులు.

కం. హారగిరి సురగిరి రోహణ
గిరులీనిన కొదమలనఁగ గృహములు పురిన
చ్చెరువగు నశ్వ్య రత్న
స్ఫురణల విలసిల్లి తగినపొడవుల తోడన్.

ఆ. వె. నీర నగ్ని యునికి యూరయ విస్మయం
బనుచు బాడబాగ్ని కడలి యప్పు
రంబు సొద్దెనొక్క రత్నాకరము మణు
లనఁగఁ జెలువమమరు నాపణములు.

చం. పొడవుగ నెల్లయుంగడుఁ బ్రోవులువోసిన నూత్నరత్నముల్
కడఁక ననేకవేషములు గైకొనివచ్చిన యర్థికోటికిం
బిడికెడు లాదిగాఁగ బలివెట్టుదు రప్పురివైశ్య భామినుల్
గడపక హస్తకంకణ ఝుళధ్వనులొప్పఁగ నెల్ల యెప్పుడున్.

కం. తరుణ వయస్కుల యౌవన
పరిపాకుల వృద్ధజనుల భటులను నిజసో
దరులను గురులనుగాఁ జూ
తురు పురముపతివ్రతాసతులు పుణ్యవతుల్.

సీ. చూపుల కట్టువుందూపుల చేఁబట్టు
నబలల చూడ్కుల యాయుధములు
తాయంబునకు గండుఁగోయిలఁ గూయించు
బాలలపలుకుల మూలమంత్ర

మెదిరికిఁ దేటులనెడ దాఁటలాడించు
నబలలయలకల యాప్తబలము
నవరణకుం బంపుఁ జాలించు మగువల
మొగముల సేతకుఁ దగిన మొగము
భావ భవునకు నటుగాక బలమె బలము
గాఁకఁ దిరిగెనె పీటిచేఁ గాసిబడఁడె
యనఁగ సౌందర్యసంపద లభినవముగ
వఱలుదురు దత్పురంబున వారసతులు.

ఉ. పూవులపోవ్రులై చిలుకబోదలు కోయిలపిండు మందలై
తావులకోవ్రులై యలివితానము గానము జాగరంబునై
తావను బండఁజాలుటఁ బ్రదికాలముగల్గ వరంబుఁగన్న యా
త్మై వనరాజిపొల్పెసఁగఁ బురాంతిక భూములనెల్లఁ జూడఁగన్. 13

చం. మరలఁగఁబోదు రిండ్లకును మాంసవునంతకుఁ జేలలోపలం
దిరిగి యొకింతలేఁ తవడఁదేరెడు మోముఁ జెన్ను సేయుచున్
బిరిగొని. శాలిలు ద్రుగ్గుచుఁ బిల్లులఁజోకటినెల్లఁ బాదిరం
దెరువరు లడ్డఁగూడఁ బఱచేరఁగఁ బాపుర గామిణీజనల్. 14

సీ. సుదతులు దన్నినచో నలంతులుపోవ
సొబగుఁద్రై చలిమిరి చూపిచూపి
యువతులు తిలకించియున్నచో వేడుక
గొలఁదిమీరఁగ నొజ్జ గుదిసి కుదిసి
సుభగుల పెనకువచోఁ దానవలఁతియై
యెఱుకువ వాసన కెక్కి యెక్కి
వెలఁదులు ముదమునవిహరించుచో సోయ
గంబున వీధులఁ గ్రాలి క్రాలి

యతులితంబైన శృంగార రతుల నిజవి
భూతిఁ బొందాసనేసి తత్పురములోనఁ
బవలు రేయును నడుగక తవిలి తిరుగు
మిండఁడునుబోలె మందానిలుండు దనరు. 15

శా. దానానేకపబృంహితస్వనము గాంధర్వావలీహేషిత
ధ్వానంబున్ మృదువేణునాదమును గాంతానూపురారావమున్
గానానూనరవంబుఁ దూర్యబహుళశంఖస్వనశబ్దంబుఁ బె
ల్లై నీరాకరఘోషమాడ్కినఁగ నిత్యంబుం జెలంగుం బురిన్. 16

తే. గీ. నూఱు క్రతువులు సేయని పాఱుటిల్లుఁ
గోటిపడగలు లేని కిరాటగృహము
జాతిరత్నంబు గాని పాషాణకలము
వెదకిచూపిన వీటఁ బన్నిదము గలదె. 17

మ. కులశైలంబులలో సువర్ణగిరి దిక్కుంభీంద్ర వర్గంబులో
బలభిన్నాగము, లోకపాలకులలోఁ బర్జన్యుఁ డుగ్రోరగం
బులలో శేషుఁడు పెంపుగన్న కరణిం బూజ్యాధిప శ్రేణిలో
వెలసెన్ విక్రమసేనభూమిపుఁడు దోర్వీర్యప్రతాపోన్నతిన్. 18

సీ. ధరణీశ లవణాబ్ధి పరివేష్టితక్షితి
వరలిన నేరేడు గఱితి కొలఁది
నాల్కొక్కదిక్కున నొక్కొక్క లక్షయో
జనములు తన్మధ్యమున సువర్ణ
సారమై యున్నది చతురశీతి
సాహస్రయోజనసంఖ్య మొదలి
వలము పదాఱు వేల్గలిగి వెడల్పు మ
వ్వదిరెండువేలుఁగాఁ బాతులోఁతు

మొదలి వలయమున యంత్రమై తుదిఁ బదాఱు
నేసి వెలుఁగారు మేరువన్ శిఖరి యొప్పు
దానిపై బ్రహ్మపురి చతుర్దశ సహస్ర
యోజన స్థితిఁ గనుఁగొనఁ దేజరిల్లు. 19

మ. అద్రైకేలాసము దిగ్విలాసము విహాయశ్శ్యాదినీసమ్మద
ప్రదవిన్యాస ముదగ్రభాసము మరుద్వ్యామానదాధ్యాస మ
భ్యుదయన్యాస మసన్నిరాసము మయూరోదారనిధ్యానభి
భ్యదహీవ్రాతకృతప్రణాసము త్రినేత్రావాస మున్నీశ్వరా. 20

శా. ముత్తాకే కుజముల్ పడల్చె, మొగడల్ మున్నె మహీజంబులం
దొత్తెం, బువ్వులు నిండఁగాఁ బెనఁగె నేయుర్వీజముల్, పూపలన్
మొత్తంబై విలసిల్లె నేధరణిజంబుల్, కాయలం బండులం
జిత్తానందముఁ జేర్చె క్షితిజముల్ చెల్వొందఁగాఁ జెప్పఁ మా. 21

సీ. అరుణ పుష్పావలి యగ్నిగా సంధించి
యళుల మేఘాలుగాఁగ నావహించి
దండడివీతెంచు దక్షిణ పవనంబు
ధత్త్రవిలంబుగాఁ బరిఢవించి
చిలుకలుఁ బికములు చేదోడు కాయంగ
మాధవుండను కనుమూరి గడంగి
యంగజుండను పతి యావతింపఁబూని
మొగడల నుల్కులు మొపలు చఱచు
కొలిమి యొక్కయనఁగఁ గురియుచురాఁగఁబు
విస్ఫులింగములుగ విరహులులుక
నేచిపూచియున్న యీ యశోకమహీరు
హంబుఁగంటె మాళవాధినాథ. 22

సీ. మదవతీగండూష మదిరాభిషేచన
వకుళాంకురిత ... సుమ ... లును
అతిపల మృదుపాదపాతిసాంద్రకోరక
స్ఫురిత ... యశోకములును
సుదతుల కేళికటి చూపుల్కపై బాతిఁ
దిలకించి యలరిన తిలకములును
అన్నుల యాప్యాయనంబున జన్నులు పొంగ నం
గౌఁగిరా ది ... ని ... కురవకములు
నెఱిఁ చరణములను నలకలు ... సిన
మొగడలందురు ... ముకుళములు ...
కొందలు తెలమింబొడిచె ఘూర్ణ ... నధికవి
భూతిఁ దనరు చూతపోతములను. 23

సీ. పాంథుల ... ప్రదయుపుల్ ... బులుసేయు
డెప్పకు పనిచిన దండనంగ
విరహిమృగంబుల మాఱగి ... దిపరెడు
కాయుస ... థపు ... మొక్కల మానంగ
కడునల్లి చైత్రునాగారంబు ముట్టింప
మనసిజ పనిచిన యనుఁగు లనఁగ
సహచరుండగు గంధవహుఁ గానఁగా
మీన కేతను పంచిన దూతలనఁగ
నభినవాకార సౌందర్య సుభగలీల
లతికయంబుగ మెఱయుచు నసమబాణు
పుష్పలావికాజనము లపోలె నెఱసి
కోమలాంగులు పుష్పలుగోసి రెలమి. 24

చం. ఇటియొఁగుచ[illegible]బు [illegible] వీడ్వడ నొక్క కేలఁతేఁ
బాఱఁగ బల్కించి [illegible] బూప్రవకె త్రి[illegible] చేతి చొక [illegible]
మెత్తు[illegible] [illegible] మున్నుగన్నయా
గుఱుతుం[illegible] డాసి కొ[illegible] [illegible] పూవులు కొ[illegible] నెమ్మితోన్.

చం. అల[illegible]లు [illegible] [illegible] పల్లవంబులుం,
బలు[illegible]లు [illegible] [illegible]పుష్పేఁ దీఁగెలున్,
లలి[illegible] [illegible] నా[illegible]ధరాజ్యాల
[illegible] [illegible] చెన్నసలారెఁ దోటలన్.

సీ. నెఱపుగా[illegible] [illegible]
[illegible] మీఁదనొ[illegible]
ఆకరువు[illegible] [illegible] మొ[illegible]క
[illegible] లేఁ
బింకంబు [illegible]
[illegible] వదక
పొరటతో రా[illegible] [illegible] పెలక
సుడు[illegible] గాలి సూరగిల క
కరము[illegible] లు [illegible] లొగొని
వనిత యొక్కతె [illegible] [illegible]వము
నెలమి సు[illegible] మొకె [illegible] చెలువుదాల్చ
లతలలో నాడు జంగిడు లతికవోలె. 27

కీ. శే. బ్రహ్మశ్రీ సాహిత్యవిశారద

కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు

ఆంధ్రసాహిత్యపరిషదధ్యక్షులును సూర్యరాయాంధ్రనిఘంటు సంపాదకులును, పీఠికాపుర సంస్థానవిద్వాంసులునగు బ్రహ్మశ్రీ కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు 2-1-49 తేదీని మధ్యాహ్నము 2-30 గంటలకాకస్మికముగ దివంగతులైరి. వీరి మరణమువలన నాంధ్రసారస్వతప్రపంచమునకు దీరనిలోటు వాటిల్లినది. ఆంధ్రలోకమున వీరిని వీరి సోదరులు సుప్రసిద్ధవిమర్శకులు నగు బ్రహ్మయ్యశాస్త్రివర్యులను దెలియనివా రుండరు. శ్రీ సుబ్బయ్యశాస్త్రిగారు పీఠికాపురకళాశాలయందు సంస్కృతపండితులై తమ పాండిత్యముచే శిష్యబృందమును రంజింపజేయుచుండిరి. వీరు పండితాగ్రేసరులగు శ్రీమాన్ మహోపాధ్యాయ పరవస్తు రంగాచార్యులు వారి ముఖ్యశిష్యులలో నొకరు. వీరికి సంస్కృతాంధ్రములలో విశేషపాండిత్యముండుటయేగాక సభలలో నెట్టి శ్రోతలకైనను రంజకముగ నుపన్యాసము లీయగల యనన్యసామాన్యమగు శక్తియుండెడిది. పండితులు, పామరులు, బాలురు, వృద్ధులు వారి యుపన్యాసమాధుర్యమును, వాగ్నైపుణ్యమును గ్రోలి సంతసింపుచుండిరి. రామాయణమహాభారతాది మహాగ్రంథములయందును కాళిదాసాదిమహాకవుల నాటకములయందును కావ్యనాటకలక్షణములు, రసపోషకత్వము మొదలగు విషయములగూర్చి శ్రీ శాస్త్రిగారి యుపన్యాసముల నొకపరి వినినచో మరలమరల వినగోరుచుందురు. అందును శ్రీ శాస్త్రిగారికి శ్రీ మద్రామాయణమునందు భక్తిగౌరవము లధికము. కావ్యామృతరసాస్వాదనమే వీరి జీవితాశయము. డెబ్బదియైదు సంవత్సరముల వయసునఁబొందియు శ్రీ మద్రామాయణ పఠన

మున పాల్గొనుచు సభ్యులకందలి విశేషముల నగ్గడించుచు వీ రానందరసపూర్ణమనస్కులై సంతసించుచుండిరి.

సంసారవిషవృక్షస్య ద్వేఫలే అమృతోపమే
కావ్యామృతరసాస్వాదః సల్లాపః సజ్జనైస్సహ

అనియు,

ఆదిత్యస్యోదయం తాత సౌవర్ణం భారతీకథాః
ఇష్టాభార్యా సుమిత్రంచ అపూర్వాణి దినేదినే.

అనియు శ్రీ శాస్త్రిగారు పలుమారు తమ యుపన్యాసముల దెలుపుచుండిరి. పాశ్చాత్యనాగరకతా వ్యామోహమున బడి మన సారస్వతప్రపంచమున నెట్టి విశేషములున్నవో తెలియక యాధునికులు కూపాంధన్యాయమున సంచరించుచుండుట వీరు గర్హించుచు, మన యపారసారస్వతసాగరమును మథించి యమృతాస్వాదన మొనర్పవలయుననియు, సనాతనధర్మముల విడనాడవలదనియు హెచ్చరించుచుండిరి.

వీరు శ్రీ రామచరితమానసమందలి [illegible]ముచే సంస్కృతమున రామశతకము ను వ్రాసి సోదరుల కంకిత మొనర్చిరి. పెక్కు రామాయణగ్రంథముల పరిశోధించి శ్రీ రామవిజయము, శ్రావణవిజయము మొదలగు వచనగ్రంథములను, సాహిత్యకళ యను విమర్శగ్రంథము ను పెక్కు వ్యాసములను రచించి ప్రకటించియుండిరి. వీరి సంస్కృతాంధ్రపాండిత్యముల గమనించి శ్రీ శ్రీ పీఠికాపురాధీశ్వరులు తమ యాస్థానవిద్వాంసులుగ స్వీకరించుటయేగాక వీరిచే సూర్యరాయాంధ్రనిఘంటువు మూడు నాలుగు సంపుటములును, కళాపూర్ణోదయము, సింగభూపాలవిరచిత రత్నపాంచాలికానాటకాంధ్రీకరణమును, పానుగంటివారి యముద్రితనాటకములను, యింకను పెక్కుగ్రంథముల ప్రకటింపజేసిరి.

శ్రీ శాస్త్రిగారు కావ్యనాటకములు కళాశాలాశిష్యబృందముచే బఠింపఁజేయుటతో దృప్తినొందక, వారి మిత్రబృందము కోరికపై పెక్కుమారులు శాకుంతలము, ఉత్తరరామచరితము, మృచ్ఛకటిక నాటకము మొదలగు నాటకరత్నముల జదివి వారి నానందరసనిమగ్నుల గావించుచుండిరి.

శ్రీ జయంతి రామయ్యపంతులుగారు మృతినొందినతరువాత నీ రాంధ్రసాహిత్యపరిషత్తున కధ్యక్షులై, తత్కార్యనిర్వహణమునదగు సహాయము నొనర్చుచుండిరి. వీరి పాండిత్యమున కాంధ్రవిద్వల్లోకము సాహిత్యవిశారద బిరుదమునొసంగి వీరిని బహూకరించినది. పత్రికలలో బ్రకటించు నొండురెండు వ్యాసములతో దృప్తినొందక శ్రీ శాస్త్రిగారు నిరంతరము సంస్కృతాంధ్రసాహిత్యవిషయములు ముచ్చటించుచు నాయాగ్రంథపఠనమునకై తమశ్రోతల బురికొల్పుచు సారస్వతసేవ నొనర్చి కృతకృత్యులైరి.

ఆంధ్రసారస్వతాభిమానులగు శ్రీ శాస్త్రిగారియొక్కయు వారి సోదరులయొక్కయు జీవితమునగల ముఖ్యవిషయముల గ్రహించి మనము సారస్వతసేవ నొనర్తుముగాక- శ్రీ శాస్త్రిగారి యాత్మకు పరమేశ్వరుడు శాంతి నొసంగుగాక-

